RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 17 జూలై 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 317 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



### డీలిమిటేషన్ బిల్లును
## వ్యతిరేకిస్తాం

- పార్లమెంట్ సమావేశాల్లో అయోధ్య విరాళాల చోరీని ఎండగడతాం
- జులై 20 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు
- ఢిల్లీలోని సోనియా నివాసంలో సమావేశమైన కాంగ్రెస్ అగ్రనేతలు
- పార్లమెంట్ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తామని వెల్లడి

# 'బుల్లెట్' గుబులు!

- నగర శివార్లలో నుంచే బుల్లెట్ ట్రైన్
- పంట పొలాల మధ్య నుంచి ముంబయికి
- 15 రోజులుగా బుల్లెట్ రైలు మార్గానికి మార్కింగ్
- పంట పొలాల మధ్య నుంచే ముంబయికి
- హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ మార్గమంతా వ్యవసాయ పొలాల మధ్యలో నుంచే



**హైదరాబాద్**

హైదరాబాద్ నగర శివారుల్లోని శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుంచి దేశ ఆర్థిక రాజధాని ముంబయికి హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ మార్గానికి అడుగులు వేగంగా ముందుకు పడుతున్నాయి. ఇప్పటికే సంబంధిత అధికార యంత్రాంగం దీనికి సంబంధించి మార్కింగ్ పనులను చేస్తున్నారు. ప్రస్తుతం హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ మార్గమంతా వ్యవసాయ పొలాల మధ్యలో నుంచే వెళ్తుండటంతో అన్నదాతలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న ఏడు బుల్లెట్ రైళ్లలో మూడు మార్గాలు తెలంగాణలోనే ఏర్పాటవుతున్నాయి. ఇదే విషయాన్ని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించడంతో నగర - మిగతా3లో



### కనుల పండువగా మొదలైన
## గోల్కొండ బోనాలు

- తొలి బోనం సమర్పించిన కుమ్మర్లు
- గోల్కొండలో ఆషాఢమాస బోనాలు
- రాష్ట్ర ప్రభుత్వం తరపున లంగర్‌హౌస్ నుంచి బంగారు బోనం
- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న మంత్రులు పొన్నం, కొండా సురేఖ

**హైదరాబాద్**

తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఆషాఢమాస బోనాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబికా మహంకాళి అమ్మవారికి 11 బోనాలతో కుమ్మరులు తొలి బోనం సమర్పించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. హైదరాబాద్ లంగర్‌హౌస్ నుంచి ప్రభుత్వం తరఫున బంగారు బోనం, పట్టు వస్త్రాలను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ సమర్పించారు. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ. 15.05 కోట్లను ఈ ఉత్సవాల కోసం - మిగతా3లో



## హర్మూజ్ గుండా వెళ్లే నౌకల్లో భారతీయ నావికులను నియమించకూడదు

- భారత్ కీలక ఆదేశాలు
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చేంతవరకు ఈ ఆదేశాలను అమలు చేయాలని నిర్దేశం
- భారతీయ నావికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు డీజీఎంఏ వివరణ



## 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

- సీబీఎస్ఈని ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- 9వ తరగతిలో మూడో భాష ప్రవేశపెట్టడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం
- 9వ తరగతిలో మూడో భాషను ప్రారంభించడం కాదు, ఆపేయాలన్న కోర్టు
- ఇది విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెంచుతుందని వ్యాఖ్య
- కొత్త భాషను 6వ తరగతిలోనే ప్రవేశపెట్టాలని కేంద్రానికి సూచన

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

- ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే లేఖ
- డీలిమిటేషన్‌పై అఖిలపక్ష సమావేశానికి డిమాండ్
- సవరించిన బిల్లులపై ముందస్తు చర్చకు విజ్ఞప్తి
- ఏప్రిల్‌లో లోక్‌సభలో ఆమోదం పొందని బిల్లు
- పార్టీలకు అధ్యయనం చేసేందుకు సమయం ఇవ్వాలని విన్నపం




### ఓట్లు వేయలేదనే కక్షతోనే
## సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేశారు



- బీఆర్ఎస్‌పై పొంగులేటి ఫైర్
- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఆదరించలేదని బీఆర్ఎస్ కక్షగట్టిందన్న పొంగులేటి
- సీతారామ ప్రాజెక్టుకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపాటు
- అబద్ధాలు చెబుతూ కాలం గడుపుతున్నారని ఆగ్రహం
- ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది
- "గత ప్రభుత్వం కట్టిందని మేము ఏ ప్రాజెక్ట్‌ను వదిలేయం

**హైదరాబాద్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎప్పుడూ సరిగా ఆదరించడం లేదనే కక్షతోనే... ఆ జిల్లాకు అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్టుతో పాటు పలు నీటి పారుదల ప్రాజెక్టులను గత పాలకులు గాలికి వదిలేశారని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి ఈరోజు ఆయన ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు - మిగతా3లో



## సముద్ర గర్భంలో 392 మీటర్ల లోతున రహదారి

- ప్రపంచంలోనే అతిపెద్ద సబ్‌సీ టన్నెల్..
- నార్వే ఇంజనీరింగ్ అద్భుతం!
- ప్రపంచంలోనే అత్యంత పొడవైన, లోతైన సముద్రగర్భ రహదారి టన్నెల్‌ను నిర్మిస్తోన్న నార్వే
- 27 కిలోమీటర్ల పొడవు.. సముద్ర మట్టానికి 392 మీటర్ల లోతులో ఈ టన్నెల్ నిర్మాణం
- నిర్మాణంలో ఎదురవుతున్న బలహీనమైన రాతి పొరలు, నీటి లీకులు వంటి భౌగోళిక సవాళ్లు
- పశ్చిమ తీరంలో ప్రయాణ సమయాన్ని 40 నిమిషాల వరకు తగ్గించడం దీని ప్రధాన లక్ష్యం

### సింగరేణి విశ్రాంత ఉద్యోగులపై
## సర్ ప్రక్రియ

- సర్ ప్రక్రియలో వేధిస్తున్న మారు పేరు ముప్పు
- ఓటు హక్కు కోల్పోయే ప్రమాదంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు
- గతంలో సింగరేణిలో మారుపేరుతో ఉద్యోగంలో చేరిన వారికి సర్ తలనొప్పి
- 10 వేల మంది విశ్రాంత ఉద్యోగులు ఓటు కోల్పోయే అవకాశం
- కుటుంబ సభ్యులతో కలిపి 25 వేలమంది ఓటర్లకు చేరిక



**హైదరాబాద్**

ప్రస్తుతం రాష్ట్రంలో నడుస్తున్న సర్ ప్రక్రియ పలువురు ఓటర్లకు తలనొప్పి తెచ్చిపెడుతోంది. ప్రధానంగా సింగరేణిలో దశాబ్దాల కింద మారు పేరుతో ఉద్యోగంలో చేరి, ప్రస్తుతం జీవించి ఉన్న వారిలో చాలా మంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం నెలకొంది. ఇలా పేరు మార్చుకొని కొలువు చేసి, పదవీ విరమణ పొంది తమ స్వగ్రామాల్లో ఉంటూ సొంత పేరుతో చెలామణి అవుతున్న వారితో పాటు వారి కుటుంబ సభ్యుల ఓటు హక్కు గల్లంతయ్యే ప్రమాదం ఏర్పడింది. 1970 నుంచి 1990 మధ్య కాలంలో టెక్నాలజీ అంతలా అభివృద్ధి చెందలేదు. ఈ సమయంలో సింగరేణిలో జనరల్ మేనేజర్ (జీఎం) స్థాయిలోనే ఉద్యోగాలు కల్పించే వెసలుబాటు ఉండేది. దీంతో అక్కడ - మిగతా3లో

మహాన్ న్యూస్

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్య సమాజం

మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ ?ఆసిఫాబాద్ టౌన్ : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని ఆసిఫాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి అహ్మద్ అన్నారు. పట్టణంలోని రహమత్ నగర్ కాలనీలో గురువారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. కాలనీలోని అంతర్గత డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. అలాగే రహదారులకు ఇరువైపులా పిచ్చిమొక్కలుగా పెరిగిన పొదలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ పారిశుద్ధ్య పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి అహ్మద్ పరిశీలించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని వార్డుల్లో పారిశు






ద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా దోమలు ప్రబలకుండా, వ్యాధులు వ్యాపించకుండా ముందస్తుగా డ్రైనేజీల పూడికతీత, పిచ్చిమొక్కల తొలగింపు పనులు చేపడుతున్నామని చెప్పారు. కాలనీవాసులు తమ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, చెత్తను డ్రైనేజీల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని ఆయన కోరారు. ?ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు షబ్బీర్, అస్లాం, మున్సిపల్ సిబ్బంది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ బేడీ ఐపీఎస్ జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి**
**అయిల్ల నర్సింహా గౌడ్**



**మహేశ్వరం** గౌరవ కిరణ్ బేడీ గారు భారతదేశపు మొట్టమొదటి ఐపీఎస్ అధికారి 1972 బ్యాచ్కు చెందిన కిరణ్ బేడి పోలీస్ శాఖలు అనేక పదవులు చేపట్టి అనేక సంస్కరణలు చేపట్టి మెగసెస అవార్డుతో సహా పలు అవార్డులను పొందినది బ్యూరో ఆఫ్ పోలీస్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ జనరల్ గా పనిచేస్తూ 2007 డిసెంబర్లో స్వచ్ఛంద పదవి విరమణ తీసుకోండి స్థానికంగా అమృత్ సర్ లోనే విద్యాభ్యాసం తీసుకోండి స్థానికంగా అమృత్సర్లోనే విద్యాభ్యాసం కొనసాగించింది 1968 నుండి 1970లో రాజనీతి శాస్త్రంలో పంజాబీ విశ్వవిద్యాలయం చండీగఢ్ నుండి ఎంఏ పొట్ట పొందింది ఉద్యోగంలో చేరిన తర్వాత 1988లో ఢిల్లీ విశ్వవిద్యాలయం మరియు న్యాయ శాస్త్రంలో డిగ్రీ పట్టా పొందింది 1993లో ఢిల్లీ లో ఐ ఐ టి పి హెచ్ డి కొట్టాను ప్రధానం చేసింది కిరణ్ బేడీ చిన్న వయసులోని మంచి క్రీడాకారుని గా గుర్తింపు పొందింది గతంలో అఖిల భారత టెన్నిస్ టైటిల్ను ఆల్ ఏషియన్ టెన్నిస్ టైటిల్ను గెలుపొందింది 22 ఏళ్ల వయసులోనే ఏషియా మహిళల టైటిల్ను గెలుపొందింది 1972లో జూలైలో మొట్టమొదటి ఐపీఎస్ గా ఎన్నికైనది 1973 జనవరి 26న జరిగిన రిపబ్లిక్ డే పేరేడు సందర్భంగా మొట్టమొదట మహిళా ఐపీఎస్ చూసిన ప్రజలు ఆశ్చర్యానికి లోనయ్యారు ఆ మరుసటిరోజే అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఈమెను అల్పాహారానికి ఆహ్వానించింది 1982లో ప్రధాని ఇందిరా గాంధీ కారును ప్రవేశం లేని చోట ఆపి ఉంచిన కారణంతో క్రేం సహాయంతో అక్కడనుండి తీయించింది ఆ సమయాన ఆమె చూసిన కర్తవ్యం నిర్వహణ పట్ల ముద్దులైన ప్రజలు ఆమెను క్రేన్ బేడీ అని పిలిచేవారు 1987లో నవజ్యోతి 1995లో ఇండియా విజన్ ఫౌండేషన్ అనే రెండు స్వచ్ఛంద సంస్థలను ఏర్పరిచింది వ్యక్తిగత వివరాలు కిరణ్ త్ జూన్ 1949 వయస్సు 77 సంవత్సరంలో అమృత్సర్ ఈస్ట్ పంజాబ్ ఇండియా భారతదేశం పౌరసత్వం ఇండియా రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ ఇతర రాజకీయ పదవులు నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ జీవిత భాగస్వామి బ్రిడ్జ్ బేడి వివాహము 1972 వారు 2016లో మరణించారు సంతానం ఒక్కరు తల్లిదండ్రులు ప్రకాష్ లాల్ పేషా వరియా ప్రేమ్ లత బంధువులు అనుపశౌర్య సిస్టర్ పిక్ చంద్ర అరోరా నివాసం న్యూఢిల్లీ చదువు సీక్రెట్ హార్ట్ కాన్వెంట్ స్కూల్ కళాశాల ఎస్ఆర్ గవర్నమెంట్ కాలేజ్ హాన్స్ ఎంఏ ఢిల్లీ యూనివర్సిటీ ఎల్ఎల్బి ఐఐటి ఢిల్లీ పురస్కారాలు యునైటెడ్ నేషనల్ మెడల్ 2004లో రోమన్ మెగాసేసే అవార్డు 1994 ప్రెసిడెన్స్ పోలీస్ మెడల్ 1979 జీవితం తొలిదశ కిరణ్ బేడీ పంజాబ్లో ని అమృత్సర్లో, 9 జూన్ రోజున జన్మించింది ఏమే తల్లితండ్రులు ప్రకాష్ లాల్ ఐశ్వర్య ప్రేమలత ఈమెకు ముగ్గురు సోదరులు ఉన్నారు వాటిలో ఈమె రెండో కుమార్తె కిరణ్ బేడి అమృత్సర్లోని కల్స మహిళల కళాశాలలో రాజనీతి శాస్త్రంలో ఉపన్యాసకురాలిగా లెక్చరర్ గా జీవితం ప్రారంభించింది 1970 నుండి 72 వరకు 1972లో ఆమె ఇండియన్ పోలీస్ సర్వీస్కు ఎంపికైంది ఢిల్లీలో ట్రాఫిక్ పోలీస్ కమిషనర్ గా మిజోరంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గా చండీగఢ్ లెఫ్టినెంట్ గవర్నర్ సలహాదారునిగా ఐక్యరాజ్యసమితిలోనూ పనిచేసింది ఢిల్లీ ట్రాఫిక్ పోలీస్ కమిషనర్ గా ఉన్నప్పుడు రోడ్లపై ట్రాఫిక్ నియా మాలను ఉల్లంఘించిన కారులను క్రేన్లతో వార ద్రోలి క్రేన్ బేడీగా ప్రసిద్ధి చెందింది బీహార్ జైలులో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి అందరి మన్ననలు పొందింది వాటి ఫలితంగా ప్రభుత్వ సర్వీసు రంగంలో రామన్ మెగాసిస్ అవార్డు పొందింది 16 జూలై 1972 రోజున భారత పోలీసు వ్యవస్థలోనే సంచలం చోటు చేసుకుంది దేశ చరిత్రలోనే తొలిసారిగా ఒక మహిళ ఐపిఎస్ ఆఫీసర్గా బాధ్యతలు స్వీకరించింది అమృత్సర్కు చెందిన కిరణ్ బేడీ ఈ ఘనతకు సాధించి చరిత్ర సృష్టించింది పంజాబీ విశ్వవిద్యాలయం నుండి రాజనీతి శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన కిరణ్ మేడి ఢిల్లీ ఐఐటి సోషల్ సైన్సెస్ విభాగం నుండి డాక్టర్ను పూర్తి చేసింది ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ట్రాఫిక్ గా ధైర్య సాహసాలతో తన బాధ్యతలను నిర్వహించింది తొమ్మిది వేల మంది ఖైదీలున్న తీహారు జైలుకు బదిలీ అయ్యాక అక్కడ ఖైదీల పట్ల సేవా దృక్పుత్వాన్ని ప్రదర్శించి ఎన్నో సంస్కరణలు చేసింది ఈమె సేవలకు గుర్తింపుగా 1994లో రామన్ మెగాసేస్ అవార్డు లభించింది ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శిగా పౌర పోలీస్ సలహాదారుగా నియమించబడిన తొలి మహిళ కిరణ్ బేడిని కావడం విశేషం కిరణ్ బేడీ ఐ లేరు పేరుతో తన ఆత్మ కథను రాసుకుంది సాధించిన అవార్డులు, 1979లో రాష్ట్రపతి గ్యాలంటరీ అవార్డు, 1980లో ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, 1991లు మత్తు పదార్థాల నివారణ నిర్మూలన వారి ఆసియా స్థాయి అవార్డు, 1994 మెగాసే అవార్డు ప్రభుత్వ రంగంలో, 1995 మహిళా శిరోమణి అవార్డు, 1995 లయన్ ఆఫ్ ద ఇయర్ అవార్డు, 1999 ఫ్రైడ్ ఆఫ్ ఇండియా అవార్డు, 2005 మదర్ తెరిసా జాతీయ స్మారక అవార్డు సాంఘిక న్యాయం ఈరోజు కిరణ్ బేడీ గారి జన్మదినము సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు బిసిఐఎఫ్ స్టేట్ ఓ ఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం సదా మీ సేవలో కర్నాటి


## రేషన్ కార్డుదారులందరూ ఈ-కేవైసీ (వ-ఖ్జ) ప్రక్రియను ఈ నెలాఖరులోగా తప్పనిసరిగా పూర్తి చేయాలి



రంగారెడ్డి జిల్లాలోని అన్ని రేషన్ కార్డులలో నమోదైన కుటుంబ సభ్యులందరూ తమకు కేటాయించిన చౌకధరల దుకాణం (ఖ్రీూ)కు వెళ్లి ఈ-కేవైసీ (వ-ఖ్జ) ప్రక్రియను తప్పనిసరిగా పూర్తి చేయవలసిందిగా కోరడమైనది. జిల్లాలోని కొన్ని రేషన్ కార్డులలో ఒకరు లేదా ఇద్దరు కుటుంబ సభ్యులు మాత్రమే ఈ-కేవైసీ పూర్తి చేయగా, మిగిలిన కుటుంబ సభ్యులు ఇంకా పూర్తి చేయని విషయం గుర్తించబడింది. అటువంటి రేషన్ కార్డుదారులు ఆలస్యం చేయకుండా ప్రతి కుటుంబ సభ్యుని ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవాలని సూచించడమైనది. ఈ-కేవైసీ పూర్తి చేయడం ద్వారా రేషన్ కార్డులో నమోదైన కుటుంబ సభ్యుల వివరాలు ధ్రువీకరించబడతాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలు నిరంతరాయంగా అందాలంటే ప్రతి కుటుంబ సభ్యుని ఈ-కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయడం అవసరం. ఈ నేపథ్యంలో ఈ నెలాఖరులోగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు సంబంధిత చౌకధరల దుకాణం లేదా మండల పౌర సరఫరాల అధికారులను సంప్రదించాలని సూచించారు.

## కేజీ సత్యమూర్తి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి**
**అయిల్ల నర్సింహా గౌడ్**




**మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు కంభం పతి జ్ఞాన సత్యమూర్తి గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క జననము 15 జులై 1931 రోజున జననం మరణం 17 ఏప్రిల్ 2012 కేజీ సత్యమూర్తిగా ప్రసిద్ధి చెందారు భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్కు చెందిన దళిత నక్సలైట్ నాయకుడు మరియు రచయిత అతను పీపుల్స్ వారి గ్రూప్ వ్యవస్థాపకులను ఒకరు అతను పిడబ్ల్యుజి వ్యవస్థాపకుడైన కొండపల్లి సీతారామయ్యకు సహచరులు ప్రారంభ జీవితం మరియు విద్య సత్యమూర్తి 15 జులై 1931 రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణాజిల్లా నందివాడ మండలం శంకరపాడు గ్రామంలో జన్మించినాడు ఆయన గుడివాడలో పాఠశాల విద్యను అభ్యసించి విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రాజనీతి శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు ఆయన మణెమ్మను వివాహం చేసుకున్నాడు మరియు వారికి అనుపమ శ్రీదేవి అనే ఇద్దరు కుమారులు మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు సత్యమూర్తి విద్యార్థి రాజకీయాల్లో చురుకుగా ఉండేవారు మరియు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియాలో సభ్యుడుగా ఉండేవాడు ఆయన తన కళాశాల రోజుల్లో గుడివాడలోని రిక్షా కార్మిక సంఘం నాయకుడిగా కూడా ఉన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత ఆయన గుంటూరులోని విశాలాంధ్ర తెలుగు పత్రికలో సబ్ ఎడిటర్ గా చేరారు ఆ తరువాత ఆయన గుంటూరులోని యువ జనం అనే దినపత్రికకు కొద్ది కాలం పాటు సంపాదకుడిగా కూడా పనిచేశారు తదనంతరం ఆయన వరంగల్లో లెక్చరర్ గా చేరారు అక్కడ 1960లో హిందీ ఉపాధ్యాయుడైన కొండపల్లి సీతారామను కలిశారు మార్క్సిజం ప్రభావంతో వారిద్దరు స్నేహితులయ్యారు 1966లో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుకు నాయకత్వం వహించారు విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జరిగిన ఆందోళనలో ఆయన పాల్గొన్నారు నక్సల్ భారీ ఉద్యమముతో ప్రభావితుడైన ఆయన 1968లో కేసీఆర్ అన్నయ్యతో కలిసి పీపుల్స్ వారి గ్రూప్ డి డబ్ల్యు జి ను స్థాపించారు 1972లో ఆయన అరెస్టు చేయగా 1975లో మాత్రమే విడుదల అయ్యారు 1980లో సీతారామయ్యను అరెస్ట్ చేసినప్పుడు ఆయన పిడబ్ల్యుజి ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు ఆ తర్వాత వివిధ అంశాలపై అంతర్గత విభేదాలు కారణంగా ఆయన పార్టీని విడిచిపెట్టారు రచయిత సత్యమూర్తి శివ సాగర్ అనే కలం పేరుతో అనేక కవితలు రాశారు ఉద్యమం నీలా బడులు అంబేద్కర్ సూర్యుడు మరియు కవితలు సంకనం అతని కొన్ని రచనలు తెలుగు విప్లవ సాహిత్యంతో ప్రాచుర్యం పొందాయి అతని కవిత్వం అంత వీరశం నాయకుడు వరవరరావు చే పత్రిక రూపంలో ప్రచురించబడింది మరణం ఆయన 17 ఏప్రిల్ 2012 రోజున ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా జి.కొండూరు మండలం కందులపాడు గ్రామంలోని తన కుమారుడు కే ప్రసన్న సిద్ధాంత ఇంట్లో మరణించాడు కందులపాడుకు రాకముందు ఆయన విశాఖపట్నంలో తన చిన్న కుమార్తె ఇంటిలో చాలాకాలం ఉన్నారు ఆయన పార్టీ ఉదయానికి విజయవాడలో అంత్యక్రియలు జరిపారు ఈరోజు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## అల్లూరు గ్రామం లో వేమూరి ఏసోబు గారి కుమారుని వివాహ సందర్భంగా పెళ్లి కుమారున్ని ఆశీర్వాదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలో వేమూరి ఏసోబు గారి కుమారుని వివాహనికి ముందు పెళ్లి కుమారుడుని ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన రావు గారు. మరియు పార్టీ నాయకులు.

## మారపాక కోటేశ్వరరావు గారికి నివాళి అరించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



వీరులపాడు మండలం జయంతి గ్రామం లో మారపాక కోటేశ్వరరావు గారి ఆదరణ కూడిక కార్యక్రమం లో మాజి శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## చందర్లపాడు గ్రామంలో కోట జానకిరామయ్య గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



చందర్లపాడు గ్రామంలో కోట జానకి రామయ్య గారి దశదినకర్మ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు గారు పార్టీ నాయకులతో కలిసి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.

## బహుదూర్ పల్లి డివిజన్లో బిబి2026 హెల్ప్ డెస్క్ను ప్రారంభించిన శ్రీ కొలను హనుమంత రెడ్డి కాంగ్రెస్ నాయకులు.

**మహాను న్యూస్ జూలై 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 286 కుత్బుల్లాపూర్ డివిజన్ తో మరియు 294 బహుదూర్ పల్లి డివిజన్ గ్రామంలోని హనుమాన్ టెంపుల్ పరిధిలో ఏర్పాటుచేసిన ూ×=-- 2026 హెల్ప్ డెస్క కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి గారు పాల్గొని కార్యక్రమాలను ప్రారంభించినారు ఈ సందర్భంగా ఓటర్లకూ×=-2026 ప్రక్రియ పై అవగాహన కల్పించడం అవసరమైన సమాచారం అందించడం మరియు నమోదు ప్రక్రియలో సహాయ సహకారాలు అందించేందుకు హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూూ×= కార్యక్రమము విజయవంతం కావడానికి ప్రతి కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు ఓటర్లకు అవసరమైన సహాయం అందించడంలో హెల్ప్ డెస్కులు కీలక పాత్ర పోషిస్తాయాన్ని ప్రతి అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తేల లక్ష్మి కాంతమ్మ జయంతి సందర్భంగా వారికి అభినందనలు మరియు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు తేళ్ల లక్ష్మీకాంతమ్మ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క జననము 16 జూలై 19 24 రోజున జన్మించినారు మరియు మరణం 13 డిసెంబర్ 2007 తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు భారత జాతీయ కాంగ్రెస్ నాయకురాలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు రచయిత్రి సంస్కృతక పండితురాలు పార్లమెంటు సభ్యులు పదవీకాలం 1962 నుండి 1977 వరకు వ్యక్తిగత వివరాలు 16 జూలై 1924 వయస్సు 101 ఆలంపూర్ తెలంగాణ భారతదేశం మరణము 13 డిసెంబర్ 2007 విజయవాడలో మరణం ఆంధ్రప్రదేశ్ భారతదేశ రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ జీవిత భాగస్వామి పీవీ సుబ్బారావు సంతానం ఒక కూతురు మొత్తం హిందూ జననం విద్య లక్ష్మీకాంతమ్మ 16 జులై 1924 తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ లోని కమ్మ భూస్వాముల పెద్ద కుటుంబానికి చెందిన వెంకటరెడ్డి మంగమ్మ దంపతులకు జన్మించింది ఐదవ తరగతి వరకు కర్నూల్లో చదివి సోదరి సహకారంతో గుడివాడలో ఎస్ఎస్ఎల్సి పూర్తి చేసి ఇంటర్మీడియట్ మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో మచిలీపట్నంలో బిఎ పూర్తి చేసింది బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి 1971లో ఆర్థిక శాస్త్రంలో ఎంఏ పట్టా పొందింది వ్యక్తిగత వివరాలు లక్ష్మీకాంతమ్మకు 1944 నవంబర్ , 1 తారీకున అనంతపురం జిల్లా అటవీ అధికారి డివి సుబ్బారావుతో వివాహం జరిగింది లక్ష్మీకాంతమ్మ లేడీస్ క్లబ్ కార్యదర్శిగా కూడా ఎన్నికయింది మద్రాసులోని పచ్చపయ్య కళాశాలలో ఎమ్మే పూర్తి చేసింది ఆమె పడతాయి ఇంగ్లాండుకు వెళ్లి అసిస్టెంట్ రిజర్వేటర్ ఫారెస్ట్ గా శిక్షణ పొందాడు 1960 జూన్ 5న కుమార్తె జోగులాంబ జన్మించింది తెలుగు పాపు సింగర్ స్మిత రాజకీయ జీవితం లక్ష్మీకాంతమ్మ ఖమ్మం నియోజకవర్గం నుండి 1957లో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికై ఆ తర్వాత నేటి 62లో ఖమ్మం లోక్సభ నియోజకవర్గం నుండి ఎన్నికై పార్లమెంటు సభ్యులు అయింది వరుసగా 1967 నుండి 972 ఎన్నికలలో గెలిచి మూడుసార్లు అది నియోజకవర్గ నుండి లోక్సభలో ఖమ్మం కు ప్రాతినిధ్యం వహించింది 1967లో పార్లమెంట్ బృందంలో సభ్యురాలిగా ఆస్ట్రేలియాను సందర్శించింది 1978లో జనతా పార్టీ తరపున హైదరాబాద్ నగరంలోని హిమాయత్ నగర్ శాసనసభ నియోజకవర్గం నుండి గెలుపొందింది పార్లమెంటు కమిటీ కార్యనిర్వాహక సభ్యురాలిగా ఉన్న లక్ష్మీకాంతమ్మ ఎమర్జెన్సీ సమయంలో ఇంద్ర గాంధీ వైఖరిని బహిరంగంగా విమర్శించింది ఆమె ఆ కాలంలో వార్తలకు ఇచ్చింది ఇందిరాగాంధీ పాలనను తీవ్రంగా నిరసించి జనతా పార్టీలు చేరింది జనతా పార్టీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించింది పార్టీ ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేసిన లక్ష్మీకాంతమ్మ 1978 శాసనసభ ఎన్నికలలో కూటమి తర్వాత వృద్ధాప్యం వల్ల చాలా కాలం గా క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంది ఆ తర్వాత మళ్లీ కాంగ్రెస్లో చేరింది లక్ష్మీకాంతమ్మ మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు సన్నిహితురాలు నరసింహారావు రచించిన ఆత్మకథ అధారిక నవల ది ఇన్సైడర్ లోని అరుణ పాత్రకు స్ఫూర్తి లక్ష్మీకాంతమ్మనే మరణం లక్ష్మీకాంతమ్మ తన 83 సంవత్సరంల వయసులో విజయవాడలోని తన కూతురు ఇంట్లో

తేళ్ల లక్ష్మీకాంతమ్మ




పార్లమెంట్ సభ్యురాలు

2007 డిసెంబర్ 13వ తేదీన మరణించింది ఈరోజు మీరు జయంతి సందర్భంగా వీరికి మరొకసారి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం నిరంతర ప్రజా సేవకుడు నిస్వార్థ బీసీ ఉద్యమ నాయకుడు

# అరుణ ఆసఫ్ అలీ జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు స్వర్గస్తులు అరుణ ఆసఫ్ అలీ ప్రసిద్ధ భారత స్వాతంత్ర ఉద్యమ నాయకురాలు బెంగాలీ జననం 16 జూలై 1909 రోజున జననం మరణం 29 జూలై 1996 రోజున మరణం ప్రసిద్ధ భారత స్వాతంత్ర ఉద్యమ నాయకురాలు 1942లో గాంధీజీ జైలుకెళ్ళినప్పుడు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన మహిళ క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో బొంబాయిలోని గవాలియా దాంకు మైదానంలో భారత జాతీయ పతాకాన్ని ఎగరవేసిన మహిళగా చిరస్మరణీయురాలు ఈమెకు మరల అనంతరం భారతరత్న అవార్డు లభించింది జననం 16 జూలై 1909 కల్క పంజాబ్ బ్రిటిష్ ఇండియా ఇప్పుడు హర్యానా మరణ ప్రాంతం 29 జూలై 1996 వయస్సు 87 సంవత్సరములు జాతీయత భారతీయురాలు కళాశాల సెక్రటరీ హార్ట్ కాన్వెంట్ వృత్తి భారత స్వాతంత్ర కార్యకర్త ఉపాధ్యాయురాలు గౌరవ పురస్కారాలు 1997లో భారతరత్న పురస్కారం తొలి జీవితం అరుణ గంగూలీ హర్యానాలోని కాల్కాలో ఒక బెంగాలీ బ్రాహ్మణ సమాజం కుటుంబంలో జన్మించింది ఈమె విద్య అభ్యాసం లాహోర్ నైతాల్ లలో జరిగింది చదువు పూర్తి అయిన తర్వాత ఉపాధ్యాయురాలిగా పని చేసింది దేశంలోని అప్పటి పరిస్థితుల్లో అది ఒక మహిళకు గొప్పగణతే ఏమి కలకత్తాలోని భూకలేమారుగా పాఠశాలలో బోధించింది అరుణకు భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడైన ఆశఫలితో అలహాబాద్ లో పరిచయం ఏర్పడి ఈ పరిచయం పెళ్లికి దారితీసింది అరుణ తల్లితండ్రులు మతాలు వేరు ఈమె సంవత్సరాలకు పైగా తేడా ఎక్కువ అన్న భావనతో ఆ పెళ్లిని వ్యతిరేకించిన 1982లో ఆసఫ్ ఆలీని వివాహమాడింది కుటుంబం అరుణ తండ్రి ఉపేంద్రనాథ్ గంగూలీ తూర్పు బెంగాల్లోని ఓరి సాల్ జిల్లాకు చెందిన వాడు అయితే సంయుక్త రాష్ట్రాల్లో యునైటెడ్ ప్రావిన్స్ లో స్థిరపడ్డాడు ఆయన ఒక రెస్టారెంట్ యజమాని సాహసికుడు ఈమె తల్లి అంబికా దేవి అనేక హృద్యమైన బ్రాహ్మణ సమాజ ప్రార్థన గీతాలు రచించిన ప్రముఖ బ్రాహ్మణ నాయకురాలు త్రైలోక్య నాథ్ సన్యాల్ యొక్క కూతురు ఉపేంద్రనాథ్ గంగూలీ యొక్క చిన్న తమ్ముడు వీరేంద్రనాథ్ గంగూలీ తొలి తరం భారతీయ సినిమా దర్శకుడు ఇంకో సోదరుడు నాగేంద్రనాథ్ ఒక మృత్తిక జీవశాస్త్రజ్ఞుడు రవీంద్రనాథ్ ఠాగూర్ యొక్క జీవించి ఉన్న ఏకైక కుమార్తె వీరా దేవిని పెళ్లి చేసుకున్నాడు కానీ కొన్నాళ్ల తర్వాత వాళ్ళు వెళ్లిపోయారు అరుణ సోదరి పూర్ణిమ బెనర్జీ భారత రాజ్యాంగ సభలో సభ్యురాలు వివాహము తర్వాత అరుణ భారత జాతీయ కాంగ్రెస్లో క్రియాశీలక సభ్యురాలు ఉప్పు సత్యాగ్రహములో నిర్వహించిన బహిరంగ ప్రదర్శనలో పాల్గొన్నది ఆమెను దేశదిమ్మరి అని అభియోగము మోపి అరెస్టు చేశారు అందువల్ల రాజకీయ ఖైదీల అందరిని విడుదలకు తోడ్పడిన గాంధీ హియర్ ఒప్పందముతో 1931లో ఆమెను విడుదల చేయలేదు అరుణతో పాటు ఖైదీలలో ఉన్న ఇతర మహిళ ఖైదీలు అరుణ్ విడుదల చేసే వరకు జైలును వదిలి వెళ్ళేది లేదని పట్టుబట్టారు మహాత్మా గాంధీ కలగజేసుకోవడంతో కానీ వీరు తమపట్టును సడలించలేదు ఆ తరువాత ప్రజా ఆందోళన వలన ఈమెను విడుదల చేశారు 1932లో తీహార్ జైల్లో రాజకీయ ఖైదీగా ఉండగా కరోనా జైల్లో రాజకీయ ఖైదీల పట్ల చూపుతున్న వివక్షకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష నిర్వహించింది ఈమె ప్రయత్నంలో రాజకీయ ఖైదీల పరిస్థితి మెరుగయింది కానీ ఈమెను అంబాల జైలుకు తరలించి ఒంటరి ఖైదీలో ఉంచారు జైలు నుండి




విడుదలైన తరువాత ఈమె రాజకీయాల్లో పాల్గొనలేదు పురస్కారాలు 1987 ఇందిరాగాంధీ జాతీయ సమైక్యత పురస్కారం 1996 భారతరత్న మరణ అనంతరం ఈరోజు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# వర్షాల కోసం కొలనుగూడలో కప్పతల్లి ఆట

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం జులై 16** కందుకూరు మండలం కొలనుగూడ గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు పుష్కలంగా పంటలు పండాలని ఆకాంక్షిస్తూ గ్రామ సర్పంచ్ గోరికల బీరప్ప ఆధ్వర్యంలో గ్రామ మహిళలు సంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆట నిర్వహించారు.గ్రామమంతా తిరుగుతూ వర్షదేవునికి ప్రత్యేక ప్రార్థనలు చేసి,చెరువులు,కుంటలు నిండి వ్యవసాయం సాఫీగా సాగాలని కోరుకున్నారు.ప్రస్తుతం విత్తనాలు వేసే సమయం దాటిపోతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు లేక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని మహిళలు తెలిపారు. వెంటనే మంచి వర్షాలు కురిసి రైతుల కష్టాలు తొలగి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు,చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ ఆచారాన్ని కొనసాగిస్తూ వర్షాల కోసం ప్రార్థనలు నిర్వహించారు.



## కాంగ్రెస్ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా మున్నా లాల్ భాటియా నూతన వ్యాపార సంస్థ ప్రారంభం షాపూర్ నగర్ ప్రాంతంలో.



**మహాన్ న్యూస్ జూలై 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ ప్రాంతంలో నూతనంగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు మున్నిలాల్ భాటియా ప్రోపరేటర్ వారి నూతన బాలాజీ ట్రేడర్స్, డ్రై ఫ్రూట్స్ అండ్ కిరణ్ షాప్ ప్రారంభించడానికి యజమాన్యం ఆహ్వానం వరకు ముఖ్యఅతిథిగా వచ్చి తన చేతుల మీదుగా రెబ్బెన కట్ చేసి వ్యాపార సంస్థను ప్రారంభించినారు ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ షాప్ యజమాని మున్నిలాల్ భాటియాకు శు భాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కూన రవీందర్ గౌడ్, కూన రాఘవేందర్ గౌడ్ గారితో పాటు మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, పూలు చందు బాటి, మున్నిలాల్, సలార్ బాటి, మాణిక్ చంద్ బాటి, అనిల్ బాటి, అఖిల్ గౌడ్, మక్బుల్ బాయ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొలను హనుమంత రెడ్డి చేతుల మీదుగా నూతన నియామక పత్రాన్ని అందుకున్న ముద్దపురం శ్రీకాంత్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు.



**మహాను న్యూస్ జూలై 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** ఈరోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ గారి ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి చేతుల మీదుగా ముద్దాపురం శ్రీకాంత్ గౌడ్ కాంగ్రెస్ నాయకుడు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి ఉపాధ్యక్షులుగా నూతన నియామక పత్రాన్ని అందుకున్నారు. తది అనంతరము నాయకులు శ్రీకాంత్ గౌడ్ శ్రీ తోటకూరి వజ్రష్ యాదవ్ కి, శ్రీ కొలను హనుమంత రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## వి రామకృష్ణ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు రామకృష్ణ విస్సమరాజు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క జననము 20 ఆగస్టు 1947 విజయనగరం మద్రాసు ప్రెసి డెన్సి బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ మరణము 16 జూలై 2015 వయసు 67 సంవత్సరములు మరణ స్థలము హైదరాబాద్ తెలంగాణ భారతదేశం శైలులు ప్లే బ్యాక్ వృత్తులు గాయకుడు నటుడు సంగీత దర్శకుడు వాయిస్ యాక్టర్ నిర్మాత బంధువులు పి సుశీల మేనత్త వ్యక్తిగత జీవితం మరియు వృత్తి రామకృష్ణ 20 తారీకు ఆగస్టు 1947 రోజున విశ్వం గారు రంగశాయి రత్నం దంపతులకు జన్మించినాడు గాన కోకిల పి సుశీల ఆయన తల్లి సోదరి అతను బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందాడు కానీ ఘంటసాల పట్ల ఉన్న అభిమానంతో ప్రభావితుడై వృత్తిపరమైన గాయకుడిగా మారాలని నిర్ణయించుకున్నాడు అతను ఆల్ ఇండియా రేడియో కోసం లలిత సంగీతాన్ని ఆలపించాడు 1972 లో వచ్చిన విచిత్ర బంధం చిత్రంలో వయసే ఒక పూల తోట పాటతో రామకృష్ణ తన తొలి సినిమా గీతాన్ని ఆలపించాడు తన కెరీర్ మొత్తంలో ఆయన సినిమాలో మరియు భక్తి గీతాలు ఆల్బమ్లలో 5000 పైగా పాటలు పాడారు మరియు ఆంధ్రప్రదేశ్ అంతట అనేక వేదిక ప్రదర్శనలు ఇచ్చారు. ఆయన ఎన్టీఆర్ ఏఎన్నార్ శోభన్ బాబు కృష్ణంరాజు వంటి తెలుగు నటులకు ప్రత్యేక గాయకుడిగా పని చేశాడు అలాగే కృష్ణ కూడా జీవిత చరమాంకంలో ఆయన నటన రంగంలోకి ప్రవేశించి టెలివిజన్ సిరీస్ లు సినిమాలలో నటించాడు ఆయన ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సంగీత కచేరీలు ఇవ్వడం కొనసాగించాడు 1976లో ఆయన గాయని అయిన జ్యోతి ఖన్నాని వివాహం చేసుకున్నాడు ఈ దంపతులకు లేఖ మరియు సాయికిరణ్ అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు సాయి కిరణ్ 21 లో నువ్వే కావాలి చిత్రంలో నటుడిగా పరిచయమయ్యాడు మరో ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం కూడా గతంలో రామకృష్ణ కోసం ఎంపిక చేయబడిన ఒక పాటను రికార్డు చేసి ఆ తర్వాత రామకృష్ణ పాడిన ఒక పాటను ప్రదర్శించాడు మరణము 10 నెలల పాటు క్యాన్సర్ తో బాధపడుతూ బంజారాహిల్స్ లోని ఒమేగా ఆసుపత్రిలో చేరి ను ఆయన 16 జూలై 2015 రోజున మరణించాడు అప్పటికి ఆయన యొక్క వయస్సు 67 సంవత్సరం మరియు ఆయనకు భార్య కుమారుడు సాయికిరణ్ మరియు కుమార్తె లేక ఉన్నారు ఈరోజు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా వీరికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

మహాన్ న్యూస్

# కర్నాటి మనోహర్ ని వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ టి పి పిఎస్ ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమానికి ఆహ్వానిస్తూ నోముల రేఖ ఓం ప్రకాష్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** పెద్దలు కర్నాటి మనోహర్ వారు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత మరియు ఎన్నో బీసీల బాగోగుల కోసం బీసీల వాటాల కోసం బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వాలని ఎన్నో పోరాటాలు చేస్తూ గౌరవ పెద్దలు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారి ఆధ్వర్యంలో జరుగుతున్న బీసీఐఎఫ్ స్టేట్ కమిటీలో కోఆర్డినేటర్ గా అన్న గారు చిరంజీవి గారి ఆధ్వర్యంలో ప్రతి ఒక్క సమావేశానికి ప్రతి ఒక్క కార్యక్రమానికి పాల్గొంటూ ఎక్కడ ప్రెస్ మీట్ జరిగిన అక్కడ వాలిపోయే కర్నాటి మనోహర్ అన్నగారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కానీ మరియు బషీర్ బార్ బాగ్ ప్రెస్ క్లబ్బులో కానీ  ప్రతి ఒక్క సమావేశానికి హాజరవుతున్న కర్నాటి గారు మరి ఏ ఇతర ప్రెస్ క్లబ్ లలో గౌరవ చిరంజీవి గారి ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి హాజరవుతున్న కర్నాటి అని చెప్పడానికి సంతోషిస్తున్నాను అన్నగారు మీరు మా యొక్క కార్యక్రమానికి అనగా వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో టిపి పిఎస్ ఉమెన్స్ వింగ్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ అధ్యక్షురాలు శ్రీమతి గుంటక రూప సదాశివ్ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మీరు తప్పకుండా రావాలని మీకు ప్రత్యేక ఆహ్వాన పత్రికను పంపించడం జరిగింది మరియు మీరు ఈ యొక్క కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని మీరు హాజరు అయి మీ యొక్క సూచనలు మీ యొక్క అభిప్రాయాలను మా మహిళలకు తెలియపరచాలని కోరుకుంటూ, ఈ యొక్క కార్యక్రమం ఈనెల, 17,18,19, వరుసగా మూడు రోజులు నిర్వహించే కార్యక్రమానికి మీరు మొదటి రోజు వచ్చి మీ యొక్క హస్తములచే ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం చేయాలని కోరుకుంటూ పద్మశాలి మహిళా అధ్యక్షురాలిగా నోముల రేఖ మిమ్మల్ని ఆహ్వానిస్తున్నారు మీరు తప్పకుండా ఈ యొక్క కార్యక్రమానికి హాజరై మీ యొక్క సూచనలు మీ యొక్క అభిప్రాయాలను మా మహిళలకు తెలియపరచి ఎందుకనగా మీరు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులుగా మీరు గత రెండు సంవత్సరముల నుండి నిరంతరంగా ఇక్కడ తెలంగాణ రాష్ట్రంలో మరియు పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీరు ప్రతి ఒక్క కార్యక్రమానికి హాజరవుతున్నారు అని మేము దినపత్రికలలో యూట్యూబ్ ఛానల్ లలో చూడడం జరుగుతుంది మీరు తప్పకుండా హాజరై మా ఆహ్వానాన్ని మన్నించి రావాలని కోరుకుంటూ నోముల రేఖ పద్మశాలి మహిళా విభాగం అధ్యక్షురాలు జై పద్మశాలి జై జై పద్మశాలి జై నేత జై




చేనేత మన జాతిపిత మన జాతిరత్నం మన పద్మశాలి సమాజంలో ఆ భగవంతుడు ఒక పెద్ద కొండ లాంటి కొండ లక్ష్మణ్ బాపూజీ గారిని మన జాతిలో పుట్టించినందుకు మన జాతి గర్వించాలి అని కోరుకుంటూ మీ నోముల రేఖ మహిళా అధ్యక్షురాలు

## నూతనంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వారికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సత్కారం



**జగిత్యాల మహన్ న్యూస్** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన సందర్భంగా కాయితి నాగరాజ్, అలాగే జిల్లా కార్యదర్శిగా నియమితులైన   ధనుంజయ రెడ్డి,గార్లకు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా శాలువా సత్కారం చేయడం జరిగింది,

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుంద్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్, గార్లు మాట్లాడుతూ ప్రస్తుతం కథలాపూర్ మండల అధ్యక్ష పదవి లో కొనసాగుతున్న కాయితి నాగరాజ్ ను జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గా   మరియు   ధనుంజయ రెడ్డి గారిని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమించడం చాలా సంతోష కరమని  వారి ఇరువురు కూడా పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ మండల అధ్యక్ష పదవిలో ఉన్న కాయితి నాగరాజ్ అహర్నిశలు పార్టీ తనకు ఇచ్చినటువంటి బాధ్యతలను అలాగే పార్టీ కట్టుబాట్లను విస్మరించకుండా స్థానికంగా ఎన్నో పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడని చిన్న పెద్ద తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయే సౌమ్య స్వభావుడని  తెలిపారు, అలాగే ధనుంజయ రెడ్డి గారు పార్టీ కట్టుబాట్లకు లోబడి ఉండి పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారని   ఈ సందర్భంగా వారు తెలియజేశారు, వారి ఇరువురు కూడా మన కథలాపూర్ మండలం నుండి  జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు కార్యదర్శిగా ఎన్నిక కావడం అన్నది మనందరికీ చాలా గర్వకారణం అని తెలిపారు, అలాగే వారు మాట్లాడుతూ ఇలాంటి మంచి అవకాశాన్ని కథలాపూర్ మండల లోని నాయకులకు అందించినందుకు గాను  స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో వారితోపాటు, ఏఎంసి డైరెక్టర్ ఎండీ ఆఫీస్ మండల యూత్ అధ్యక్షుడు  అంబటి రాధాకృష్ణ అంగ మహేష్, ఉట్పల్లి సర్పంచ్ పాల నవీన్,ఉప సర్పంచు ముదం శేఖర్,ఎండి మొయిద్దీన్,మాజీ ఉప సర్పంచ్ మార్కం రాజేశం ప్రకాష్,ముద్రకోలా అనిల్, కడారి శ్రీనివాస్,ఎండి ముబీన్,తిరుపతి రెడ్డి రాజేష్ నాయక్, శంకర్ గౌడ్,సతీష్, లతోపాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 9వ తరగతిలో మూడో భాష ఎందుకు?

9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టాలన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) నిర్ణయంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పదో తరగతి బోర్డు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులపై ఇది అదనపు భారాన్ని మోపుతుందని, వారిని తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు గురువారం విచారణ సందర్భంగా కోర్టు కీలకమైన మౌఖిక వ్యాఖ్యలు చేసింది. తమిళనాడులో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు సంబంధించిన కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. “9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టడం సరికాదు. ఆ వయసులో విద్యార్థులు ఇప్పటికే తీవ్రమైన విద్యా ఒత్తిడిని ఎదుర్కొంటుంటారు. అటువంటి సమయంలో కొత్త భాషను ఎందుకు పరిచయం చేస్తారు? అవసరమైతే ఆరో తరగతి నుంచే దీని అమలు చేయండి” అని జస్టిస్ నాగరత్న కేంద్రానికి సూచించారు. పదో తరగతి బోర్డు పరీక్షల తాలూకు ఒత్తిడి ఎనిమిదో తరగతి నుంచే మొదలవుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2026–27 విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న సీబీఎస్ఈ నూతన నిబంధనల ప్రకారం, 9వ తరగతి విద్యార్థులు మూడు భాషలను అభ్యసించాల్సి ఉంటుంది. అందులో కనీసం రెండు భారతీయ భాషలు ఉండటం తప్పనిసరి. ఈ విధానాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై గతంలోనే నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు, దీని అమలుపై స్టే ఇచ్చేందుకు మాత్రం అప్పట్లో నిరాకరించింది. తమిళనాడులో ద్విభాషా విధానం అమల్లో ఉన్న నేపథ్యంలో, నవోదయ పాఠశాలల ఏర్పాటుపై కోర్టు ప్రత్యేకంగా ప్రస్తావించింది. త్రిభాషా సూత్రంలో హిందీ తప్పనిసరి కాదని, సంస్కృతం లేదా ఇతర ప్రాంతీయ భాషలను ప్రత్యామ్నాయాలుగా పరిశీలించవచ్చని పేర్కొంది. నవోదయ విద్యాలయాలకు భూ కేటాయింపులపై తగిన నిర్ణయం తీసుకునేందుకు తమిళనాడు ప్రభుత్వానికి ఆగస్టు 11 వరకు సమయం ఇచ్చింది. ప్రస్తుత విచారణలో కోర్టు ఎలాంటి అధికారిక ఉత్తర్వులు జారీ చేయనప్పటికీ, ధర్మాసనం చేసిన మౌఖిక వ్యాఖ్యలు విద్యా వర్గాల్లో

## సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా అఖిలపక్ష ఐక్యగళం

జీవో 641ను వెంటనే రద్దు చేయాలి

మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ

నిరాహార దీక్ష చేస్తున్న బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డికి ఎంపీ డీకే అరుణ నిమ్మరసం అందించి దీక్ష విరమణ



**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 16:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో ప్రతిపాదిత డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిద్దాపూర్‌తో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు, రైతులు, యువకులు తరలివచ్చి డంపింగ్ యార్డు ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు. సమావేశంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొని ఐక్యంగా పోరాటానికి మద్దతు ప్రకటించారు. సమావేశం అనంతరం డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ గత ఏడు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డికి ఎంపీ డీకే అరుణ నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.641ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదని, ముందుగా ప్రజలను ఒప్పించి నిర్ణయం తీసుకుంటే అభ్యంతరం ఉండదన్నారు. హైదరాబాద్ నగరంలోని చెత్తను షాద్‌నగర్ ప్రాంతానికి తరలించడం ఏ మాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా రాజకీయాలకు అతీతంగా జేఏసీ ఏర్పాటు చేసి పోరాటానికి సిద్ధమైన ప్రజలను అభినందించారు. సిద్దాపూర్ ఒక్క గ్రామ సమస్య కాదని, పది కిలోమీటర్ల పరిధిలో సుమారు 50 గ్రామాల ప్రజలు కాలుష్య ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. పార్టీల కంటే ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, పచ్చని వ్యవసాయ భూముల్లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన పర్యావరణ కాలుష్యం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. షాద్‌నగర్ ప్రాంతంలో ఇప్పటికే పరిశ్రమల కాలుష్యం అధికంగా ఉందని, రైతులు వ్యవసాయం, పాడిపంటలు, పాలు, పండ్లు, కూరగాయలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి ప్రాంతంలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయడం ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి డంపింగ్ యార్డు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి వద్ద సమయం తీసుకుని ప్రజాప్రతినిధులంతా కలిసి వినతిపత్రం అందజేయాలని సూచించారు. తాను కూడా ముఖ్యమంత్రికి లేఖ రాసి సిద్దాపూర్‌లో డంపింగ్ యార్డు ఏర్పాటు చేయవద్దని విజ్ఞప్తి చేస్తానన్నారు. అవసరమైతే ఇందిరా పార్క్ వద్ద ధర్నా, హైదరాబాద్ వరకు పాదయాత్ర వంటి ఉద్యమాల్లో స్వయంగా పాల్గొంటానని, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి కూడా లేఖ రాసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. సిద్దాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు అధైర్యపడవద్దని, ఐక్యంగా పోరాడితే తప్పకుండా విజయం సాధిస్తామని ధైర్యం చెప్పారు. డంపింగ్ యార్డు ప్రతిపాదన పూర్తిగా ఉపసంహరించుకునే వరకు ఉద్యమం కొనసాగిద్దామని పిలుపునిచ్చారు..

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న సవరించిన డీలిమిటేషన్ బిల్లుపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రధానికి లేఖ రాశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టే ముందు పార్టీలకు వాటిని పూర్తిగా పరిశీలించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్‌లో కూడా డీలిమిటేషన్ ప్రతిపాదనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికి పలుమార్లు లేఖలు రాసినా స్పందన రాలేదని ఖర్గే పేర్కొన్నారు. ఆ అభ్యర్థనలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. ఏప్రిల్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు–2026కు అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో అది ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. ఇప్పుడు అదే బిల్లును సవరించి వర్షాకాల సమావేశాల్లో మళ్లీ తీసుకురానున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయని పేర్కొన్నారు.

## సర్” ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి..!







కాంగ్రెస్ శ్రేణులకు మందుముల పరమేశ్వర్ రెడ్డి పిలుపు సర్ ప్రక్రియ సాఫీగా, వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ లోని మాల్ మైసమ్మ దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి గురువారం పరిశీలించారు. నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## 108 డ 102 అంబులెన్స్ లలో ఆకస్మిక తనిఖీలు చేసిన అధికారులు

అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అత్యవసర

వైద్య సేవలను ప్రజలకు వేగంగా అందించాలి

అత్యవసర  ఆరోగ్య సేవలు  లిప్రజలకు అందింటమే ప్రభుత్వ లక్ష్య



**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 16:** తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108, 102 అంబులెన్స్ సేవలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో 108 కోఆర్డినేటర్ రాజబాబు, 102 కోఆర్డినేటర్ శ్రీహరి పాల్గొని అంబులెన్స్‌లలో అందుబాటులో ఉన్న అత్యవసర మందులు, వైద్య పరికరాలు, ఆక్సిజన్ సిలిండర్లు, స్ట్రెచర్లు, మానిటరింగ్ పరికరాలు తదితర ప్రాణరక్షక సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్లు మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని మందులు, పరికరాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అంబులెన్స్‌ల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సేవల నాణ్యతపై సమీక్ష నిర్వహించి, విధుల్లో నిర్లక్ష్యానికి తావు లేకుండా సేవలు అందించాలని ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో సంబంధిత అధికారులు, 108 పైలట్లు, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## కే ఎల్ ఆర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన  బి ఆర్ ఎస్  బీజేపీ నాయకులు



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం జులై 16** మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన సుమారు 150 మంది నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు,టీపీసీసీ సెక్రటరీ ఏల్మేటి అమరేందర్ రెడ్డి,ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కిచ్చెన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు,సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పెద్దఎత్తున కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు.పేద,మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి నాయకుడికి,కార్యకర్తకు తగిన గుర్తింపు,అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతను మోసం చేశారని విమర్శించిన ఆయన,ప్రస్తుతం స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి,  రాఘవేందర్, దొడ్డి శ్రీకాంత్‌తో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT,  H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT  H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551